# జోరుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం



దోమకొండలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొల్లూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దోమకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావు, నాయకులు







కోనాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, బాన్సువాడలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, నాయకులు

బీబీపేట్/దోమకొండ/దోమకొండ రూరల్/భిక్కనూరు, అక్టోబర్ 27: కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీబీ పేట్ మండలంలోని కోనాపూర్, మాందాపూర్, యాడారం తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు. దోమకొండలో ఎంపీపీ శార ద, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, సర్పంచ్ అంజలి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, విండో చైర్మన్ నాగరాజురెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, నాయకులు ప్రచారం చేశారు. దోమకొండ మండలంలోని పలు గ్రామాల్లో బీఆ ర్ఎస్ మండలాధ్యక్షుడు గండ్ర మధు సూదన్‌రావు ఆధ్వ ర్యంలో ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారధ, భిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శేఖర్, సర్పంచ్ అంజలి, ఉపసర్పంచ్ శ్రీకాంత్, సొసైటీ చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, ఎంపీటీసీలు రమేశ్, శంకర్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తది తరులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలం బస్వాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

**స్పీకర్ పోచారానికి మద్దతుగా ఇంటింటా ప్రచారం**

బాన్సువాడ రూరల్/ బాన్సువాడ/ బాన్సువా డ టౌన్, అక్టోబర్ 27 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలి పించాలని కోరుతూ శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓట ర్లను అభ్యర్థించారు. బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపు, ఇబ్రహీంపేట్, తిర్మలాపూర్, కొల్లూ రు, బోర్లం తదితర గ్రామాల్లో బీఆ ర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, జిన్న రఘురామయ్య, సాయిలు యాదవ్, శ్రీనివాసరెడ్డి, కొండ శ్రీశైలం, భీంసింగ్, శ్రీని వాసరెడ్డి, దేవేందర్‌రెడ్డి, కొండ సాయిలు, సాయాగౌడ్, పండరి, రమేశ్, రాజేశ్వర్ గౌడ్, దేవేందర్‌రెడ్డి, గోపన్‌పల్లి సాయిలు, జలీల్, హైమద్, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు. బాన్సువాడలోని 16, 17, 18వ వార్డుల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు బీఆర్ఎస్ పార్టీ కౌన్సి లర్లు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వ హించారు. బీఆర్ఎస్ నాయకులు శివ, రహీం, రమేశ్, హకీం, రఫీ తదితరులు ఉన్నారు. బాన్సువాడలోని పలు వార్డుల్లో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా జోరుగా ప్రచారం సాగుతున్నది. 15వ వార్డులో మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ వార్డు అధ్య క్షుడు జంగం రాజశేఖర్, సీనియర్ నాయకులు వాంకార్ రమేశ్, నార్ల ఉదయ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



బస్వాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సభా స్థలం, ఏర్పాట్ల పరిశీలన



బాన్సువాడలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, అక్టోబర్ 27 : బాన్సువాడకు ఈ నెల 30న సీఎం కేసీఆర్ రానున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీక్లి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సభా, వాహనాల పార్కింగ్ స్థలంలో ఏర్పాట్లను స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. నాయకులకు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. స్పీకర్ వెంట మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఏర్వాల కృష్ణారెడ్డి, కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆదిత్య ఇనిస్టిట్యూట్ ప్రారంభం

కామారెడ్డి, అక్టోబర్ 27 : జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం ఆవ రణలో సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆదిత్య ఇనిస్టిట్యూట్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదిత్య ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు సందీప్ నాయుడు పాల్గొన్నారు.

## నేడు ఆలయాలు మూసివేత

మాచారెడ్డి, అక్టోబర్ 27 : చుక్కాపూర్‌లోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయం తోపాటు గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలోని శ్రీవీరహన్మాన్ ఆల యాన్ని శనివారం సూర్యగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు మూసి వేయనున్నట్లు ఆలయ ఈవోలు శ్రీధర్‌రావు, ప్రభురాంచం ద్రం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయ సం ప్రోక్షణ అనంతరం ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. భక్తులు ఈవిషయాన్ని గమనించి ఆలయ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్**



మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, అక్టోబర్ 27 : జిల్లాలో శాసనసభ ఎన్ని కలు సజావుగా నిర్వహించడానికి ఏర్పాటు చేసిన బృందాలన్నీ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల విధులు, బాధ్యతలపై నోడల్ అధి కారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌తో కలిసి మాట్లా డారు. ఎన్నికల్లో ప్రధానమైన టీమ్‌లలో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమి టీల పాత్ర ప్రధానమైనవని తెలిపారు. ఈ రెండు కమిటీలు సమన్వయంతో పని చేస్తే ఎలాంటి ఒత్తిడులు లేకుండా మిగతా ఎన్నికల ప్రక్రియ సజావుగా చేయవచ్చని అభి ప్రాయపడ్డారు. ఈ సంద ర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సీ-విజిల్ యాప్, సువిధ, ఏఎంసీ, వ్యయ నిర్వ హణ కమిటీ, ఎంసీఎంసీ కమిటీల పనితీరును తెలు సుకుంటూ దిశా నిర్దేశం చేశారు. శని, సోమవారాల్లో ప్రీసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనీల ద్వారా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. సమావేశంలో నోడల్ అధికారులు కిషన్, సింహా రావు, సురేందర్ కుమార్, రాజు, బావయ్య, శ్రీని వాస్, శాంతికుమార్, ప్రవీణ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 27 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుధాకర్ అన్నారు. మండలం లోని బుడ్మి సొసైటీ పరిధిలోని తాడ్కోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన స్థానిక రైతులతో కలిసి శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేం దుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలి పారు.

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి కృష్ణమయ్య, ఏఈవో రాజేశ్, సిబ్బంది తిరుపతి, రైతులు తదిత రులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి**



మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి

భిక్కనూరు, అక్టోబర్ 27 : ఊరంతా సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి అన్నారు. భిక్కనూరు మండలం లక్ష్మీ దేవునిపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంతం నుంచి చాలా సహకారం అందించడంతోనే ఈ ప్రాం తాన్ని అభివృద్ధి చేశారని, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారని తెలి పారు. ఎవరి ప్రలోభాలకు గురికావొద్దన్నారు. పది సంవత్స రాల క్రితం ఈ ప్రాంతాం ఎలా ఉండేది.. ప్రభుత్వం ద్వారా అందు తున్న సంక్షేమ పథకలు ఎలా ఉన్నాయి, వాటితో ఇప్పుడు ఎంత అభివృద్ధి చెందిందో ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. కామా రెడ్డి నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నందున గ్రామస్తులందరూ అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సమ లత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.